విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 11, నవంబరు -2024 4 పేజీలు

మాజీ మంత్రి కాకానీ గోవర్ధన రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -మనుబోలు : జననేత మనసున్న మంచి మనిషి,మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మనుబోలు మండలం కాగితాలపూరు ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బ యాదవ్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ముద్దు బిడ్డ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డా కాకాణి గోవర్ధన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

'అందరికీ క్రీడలు' విధానంలో కావలి స్టేడియంకు నిర్మాణం జరిగేనా.!

విశాలాంధ్ర -కావలి : రాష్ట్ర ప్రభుత్వం 'స్పోర్ట్స్ ఫర్ ఆల్' విధానంతో నూతన క్రీడా పాలసీ ని తెరపైకి తీసుకొచ్చిన నేపథ్యంలో గ్రామ స్థాయి నుంచి క్రీడా మైదానాలు అందుబాటులో ఉంచి, క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను రూపు దిద్దుకుంటున్న క్రమంలో డివిజన్ కేంద్ర, నియోజకవర్గ కేంద్ర, జిల్లాలో రెండవ అతి పెద్ద పట్టణమైన కావలిలో 24 ఏళ్ల కిత్రం స్టేడియం నిర్మించాలనే క్రీడాకారుల కల ఈ సారైనా నెరవేరుతుందా అనే ఆశలు చిగురిస్తున్నాయి. నేటి చంద్రబాబు ప్రభుత్వ ఆలోచనలైన అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రకటించారు.ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్‌లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్‌లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కావలిలోని క్రీడాకారుల చిరకాల స్వప్నమైన స్టేడియం నిర్మాణం 2000 సంవత్సరం నుంచి బలంగా ఊరిస్తూనే ఉంది. కాని స్టేడియం నిర్మాణం మాత్రం జరగలేదు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో కావలికి చెందిన క్రీడాకారులు రాణిస్తున్నప్పటికీ, వారికి మరింత నైపుణ్యం పెంపొందించడానికి అన్ని వసతులున్న స్పోర్ట్స్ స్టేడియం అవసరం. ఈ విషయాన్ని గుర్తించిన అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న వంటేరు వేణుగోపాల్‌రెడ్డి 2000లో స్టేడియం నిర్మాణానికి కావలిలోని ఉదయగిరి రోడ్డు పక్కన ఉన్న రెవెన్యూ శాఖకు చెందిన 9 ఎకరాల స్థలాన్ని క్రీడల శాఖకు కేటాయించేలా చేశారు. అలాగే క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడీ, టెన్నిస్, బ్యాట్మింటన్ స్విమ్మింగ్‌పూల్‌తో పాటు ఇతర క్రీడలకు అవసరమైన వేదికలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకు రూ.50లక్షల అంచనాతో 2001 ఫిబ్రవరి 10న అప్పటి హోం మంత్రి దేవేంద్రగౌడ్ శంకు స్థాపన చేత చేయించారు. తర్వాత బీద మస్తాన్‌రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న ఆనం రామానారాయణరెడ్డిని కావలికి తీసుకొన్ని రూ.4.70 కోట్లతో స్టేడియం నిర్మిస్తున్నామని శిలాఫలకాన్ని 2014 ఫిబ్రవరి 16వ తేదీన ఆవిష్కరింపజేశారు. మళ్లీ 2017 మార్చి 5వ తేది అప్పట్లో కేంద్రమంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడితో నెల్లూరులో ఒక ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరింపచేశారు. రూ.2 కోట్లతో కావలిలో స్టేడియం నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు కూడా స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులు ఏమీ జరగలేదు. డివిజన్ కేంద్రమైన కావలి స్టేడియం నిర్మించాలని 2000లో గట్టి ప్రయత్నం మొదలైనప్పుడు కావలి పట్టణం ఉన్న స్థితిగతులు, ఈ 24 ఏళ్ల కాలంలో పట్టణ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రస్తుతం కావలి పట్టణం ప్రభుత్వ రికార్డులు ప్రకారమే 61.09 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఇక జనాబా 2.5 లక్షలు మంది ఉన్నారు. నాలుగు

2

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి :రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 49వ మహాసభలను జయప్రదం చేయండి రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ పిలుపు నిచ్చారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి. యువగళం పాదయాత్రలో నారాలోకేష్ ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలి అని మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కోవూరు నియోజకవర్గ మహాసభలను బుచ్చి పట్టణంలోని రెయిన్బో పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేయాలని ఆయన కోరారు. యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం పూట భోజనం కార్యక్రమాన్ని తిరిగి ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అధికారం వచ్చాక

2

ఆనం రామనారాయణ రెడ్డికి అర్చకసమాఖ్య ధన్యవాదాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం అర్చకుల సమస్యలు పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వానికి నెల్లూరు జిల్లా అర్చక సమాఖ్య ధన్య వాదాలు తెలియజేసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరులోని వారి ఇంటి వద్ద అర్చక సమాఖ్య నాయకులుఆదివారంకలిసి ధూపదీప నైవేద్య పథకాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 5000 నుంచి రూ.10000 పెంచుతూ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్చకులు బ్రాహ్మణుల మద్దతు కూటమి ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం భగవంతుని ఆశీస్సులతో మరింత ఉత్తమ పరిపాలన అందించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అర్చకులకు ఇచ్చిన హామీలలో ఇప్పటికే అనేక హామీలు అమలు చేశామని ధూప దీప నైవేద్యాన్ని ఐదువేల నుంచి పదివేల పెంచామన్నారు. రూ.50,000 ఆదాయం పైబడిన దేవాలయాల్లోని అర్చకులకు రూ.15000 ఇచ్చే పథకాన్ని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు మూడు వేలరూపాయల నిరుద్యోగ భృతిని ప్రారంభించామని తెలిపారు. అర్చకుల సంక్షేమంపట్ల ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, అర్చక సమాఖ్య నాయకులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు, గుడ్లూరు ఫణికుమార్, వజ్జుల శ్రీనివాసులు, రామాయణం మణి, శ్రీశైలం శ్రీధర్, పారా శ్రీధర్, సత్యనారాయణ, బాలసుబ్రహ్మణ్యం, లోకా ప్రసాద్ అర్చక సమాఖ్య నేతలు పాల్గొన్నారు.

మున్సిపల్ శాఖలో భారీ సంస్కరణలు : మంత్రి నారాయణ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలు తీసుకువస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో బిల్డర్స్ అసోసియేషన్ నేతలు అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. భవన నిర్మాణాలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. టౌన్ ప్లానింగ్ అప్రూవల్ సిస్టం ఎలా జరుగుతుందో అధ్యయనం చేసేందుకు 20 రాష్ట్రాలకు టౌన్ ప్లానింగ్ అధికారులను పంపించామని తెలిపారు. బిల్డర్స్ అసోసియేషన్ నేతలతో కూడా చర్చలు జరిపి.. సులభంగా అనుమతులు ఇచ్చేలా చూస్తున్నామని చెప్పారు మున్సిపల్ శాఖ వెబ్ సైట్లోనే డబ్బులు చెల్లిస్తే.. తక్కువ టైంలోనే అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సింగల్ విండో విధానాన్ని బిల్డర్స్ అసోసియేషన్ నేతలకి వివరించామని తెలిపారు. ఐదు అంతస్తుల భవనాల నిర్మాణంలో ఏవైనా అవకతవకలు జరిగితే లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ కేసులు కూడా పెడతామని హెచ్చరించారు. అనేక రాష్ట్రాలలో అమలులో ఉన్న బెస్ట్ విధానాన్ని ఏపీకి తీసుకొచ్చామని వివరించారు.- మున్సిపల్ శాఖలో నూతన విధానాలని తీసుకొచ్చామని చెప్పారు.- నిబంధనలు ప్రకారమే సెట్ బాక్స్ కూడా వదిలేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని డిపార్ట్మెంట్ల సర్వర్లను అనుసంధానం చేసి డిసెంబర్ నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. నూతన లే అవుట్ లలో కచ్చితంగా 9 మీటర్ల రోడ్డును వదిలేలా నిబంధనలో అమలు చేస్తామన్నారు బిల్డర్లకు లేఅవుట్ దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణీత వ్యవధిలోని అనుమతులు ఇచ్చేలా ఏర్పాటులు చేస్తున్నామన్నారు.. 2014- 19లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్‌కు ఆన్లైన్ ద్వారా అనుమతులు ఇచ్చామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని నిర్వీర్యం చేసి.. టౌన్ ప్లానింగ్ విభాగాన్ని అవినీతి మయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ క్రమంలో ఈ విభాగంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అనుమతులను మరింత సులభతరం చేసేందుకు సింగిల్ విండో విధానాన్ని తీసుకొస్తున్నామన్నారు. మున్సిపల్ శాఖ సర్వర్లతో అన్ని డిపార్ట్మెంట్ల సర్వర్లను అనుసంధానం చేసి.. వెబ్సైట్ ద్వారానే అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.. దాంతోపాటు ఐదంతస్తుల కన్స్ట్రక్షన్ లో ఏవైనా డీవియేషన్స్ వస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు.. క్రిమినల్ కేసులు బనాయిస్తామని హెచ్చరించారు. నిబంధన ప్రకారం బిల్డింగ్ కు సెట్ బాక్స్ వదలటంతో పాటు.. నూతన లేఔట్ లో కచ్చితంగా 9 మీటర్ల రోడ్డును వదిలేలా చూస్తామన్నారు. ఏ ఒక్కరికి ఇబ్బందులు లేకుండా నూతన సంస్కరణలను అమలు చేస్తామని ప్రకటించారు.. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, టౌన్ ప్లానింగ్ అధికారులు, బిల్డర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు..

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి :రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్

(మొదటి పేజీ తరువాయి)

ఆ మాటను ఇప్పటివరకు నిలబెట్టుకోలేదని రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు లక్షల పైచిలుకు విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్నారని ఈ పథకం అమలు అయితే దాదాపు విద్యార్థులు అందరూ కూడా చాలా సంతోషిస్తారని ముఖ్యంగా రూరల్ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు విద్యను ఆటంకాలు లేకుండా పూర్తి చేసుకుంటారని ఆయన తెలిపారు. ఇప్పటికే చాలామంది రూరల్ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుకుదూరంమై బాల కార్మికుల్లాగా మిగిలిపోయారని అని తెలిపారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన నేటికీ ఆ హామీ అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న దాదాపు 3480 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చూస్తామని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు తెలియజేశారు. అనంతరం కోవూరు నియోజకవర్గ నూతన సమితిని 27 మందితో ఎన్నుకున్నారు.నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వైభవ్ ఇమ్రాన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన ఆఫీస్ బేరర్స్ రూపేష్,అఫ్రోజ్, సోహెల్, వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) రాష్ట్ర డిమాండ్

విశాలాంధ్ర -కావలి : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో వున్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను తక్షణం విడుదల చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) రాష్ట్రశాఖ డిమాండ్ చేసింది. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిషేక్, మంజునాథ్, కళ్యాణ్, లోకనాథ్, ప్రదీప్ కుమార్, విష్ణు, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర -కావలి :రాష్ట్ర పిలుపు మేరకు ప్రజాపోరులో భాగంగా మూడవరోజు 18వ వార్డులో ముస్లిం కాలనీ, గిరిజన సంఘం, బీసీ కాలనీ, శివాలయం రోడ్డు ఏరియాలలో కరపత్రాలను పంచుతూ సిపిఎం నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి. మధుసూదన్ రావు, బి. కృష్ణయ్య లు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని బియ్యం 60 రూపాయల నుండి 70 రూపాయలు, పామాయిల్ ప్యాకెట్ 150 రూపాయలు, కందిపప్పు కేజీ 200, ఎండుమిర్చి 200, చింతపండు 200, తెల్లగడ్డలు 400, ఉల్లిపాయలు 70 నుండి 90 రూపాయలు గా పెరిగి కూరగాయలు ధరలు పెరిగి నందన ప్రజలు కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని దీనికి తోడు పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగి ఉన్నందున సామాన్యులు పై మోయలేని భారం పడిందని ధరలు అదుపు చేయడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఎన్నికల అప్పుడు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలపై రకరకాలుగా భారాలు మోపుతున్నాయని ఈ ప్రభుత్వాలు సామాన్యులపై భారాలు మోపుతూ పెట్టుబడుదారులకు లాభాలు దోచిపెడుతున్నాయని ఇది చాలా దుర్మార్గమైన విషయమని ఈ ప్రభుత్వాలు కి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలను కొనసాగించాలని పెరిగిన ధరలు అదుపు చేసేందుకు ఈనెల 14వ తేదీన కావలి ఆర్డిఓ ఆఫీస్ వద్ద ఆందోళన జరుగుతుందని ఈ ఆందోళనలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుంజి రమేష్

విశాలాంధ్ర -మనుబోలు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ సేవాదళ్ జిల్లా సెక్రెటరీ గుంజి రమేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలగమూడి వెంకయ్య స్వామి వారి ఆశీస్సులు కాకాని గోవర్ధన్ రెడ్డి కి ఎల్లప్పుడూ ఉండాలని మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు.

కావలి స్టేడియంకు నిర్మాణం జరిగేనా.!

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీరింగ్ కళాశాలలు, నాలుగు డిగ్రీ కళాశాలలు, పది జూనియర్ కళాశాలలు, మూడు వృత్తి కళాశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 70 ఉన్నాయి. వీటిల్లో విద్యార్థిని విద్యార్థులు 15,000 మంది ఉన్నారు. వీరందరికీ క్రీడల్లో శిక్షణకు, నెపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి స్టేడియం అన్ని రకాలుగా ప్రోత్సాహకంగా ఉంటుంది. అంతే కాకుండా ఇతర రంగాల్లో ఉన్న వ్యక్తులు క్రీడల పట్ల ఆసక్తితో తమ సామర్థ్యం నిలకడగా ఉండటానికి ప్రాక్టీస్ చేస్తుంటారు. వీరికి కూడా స్టేడియం అనుకూలంగా ఉంటుంది. కానీ కావలిలో స్టేడియం చేయకపోవడంతో నిరాశ నిస్పృహలు నెలకొంది. క్రీడలు పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, వ్యక్తులు తమకు తోచిన చోట ప్రాక్టీస్ చేస్తున్నారు. అలాగే ప్రాక్టీస్ చేసుకోవడానికి సౌకర్యం లేని వారు ప్రాప్తం లేదనే భావంతో నిరాశ చెందుతున్నారు. స్టేడియం నిర్మించనప్పటికీ కావలికి చెందిన వ్యక్తులు జాతీయ, అంతర్జాత స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొని ఇప్పటికీ రాణిస్తూనే ఉన్నారు. కావలి పట్టణానికి చెందిన సీహెచ్ తిరుమలరెడ్డి పరుగు పందెంలో జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రం తురుపున పలుమార్లు పాల్గొన్నారు. ఇక రాష్ట్ర, జిల్లా స్థాయిలో జరిగిన పరుగు పందెం పోటీల్లో అయితే బోలెడు సార్లు పాల్గొన్నారు. స్పోర్ట్స్ కోటా లో పోలీసు ఉద్యోగం రావడంతో ప్రస్తుతం ఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్నారు. కావలి పట్టణానికి చెందిన కోటేశ్వరమ్మ క్రీడాకారిణిగా రాణించడంతో ఆమె స్థానికు జవహర్ భారతి కళాశాలలో పిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉద్యోగం వచ్చింది. పదవీ విరమణ చేసిన ఆమె ఇప్పటికీ పలు దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తూనే ఉంటుంది.అలాగే కావలి పట్టణంలోని బుడంగుంట కు చెందిన పౌల్ అనే క్రీడాకారుడు, సరిత అనే క్రీడాకారిణి జాతీయ స్థాయిలో జరిగిన క్రీడల పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ క్రమంలో వారిద్దరికీ కూడా స్పోర్ట్స్ కోటాలో రైల్వే శాఖలో ఉద్యోగం వచ్చింది. రామ సుబ్బమ్మ అనే వృద్ధురాలు చిరు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. క్రీడల్లో రాణిస్తూ దేశంలో, ఇతర దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తుంది. స్టేడియం నిర్మించి పుణ్యం కట్టుకోండి.. సమాధి గిరిబాబు, అధ్యక్షుడు, అమెచ్యూర్ అథ్లెటిక్ అసోసియేషన్, కావలి చురుకతనంతో కూడిన వ్యక్తుల పుట్టినిల్లు కావలి. అందుకే దేశంలో ఏ మూలకు వెళ్లినా, ఏ రంగంలో చూసినా కావలికి చెందిన వ్యక్తులు తారసపడుతుంటారు. అలాగే ఎలాంటి అవకాశాలు లేని రోజుల్లోనే స్వయం కృషితో పట్టుదలగా ప్రాక్టీస్ చేసుకుంటూ జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కావలిలో కోకొల్లుగా ఉన్నారు. అదే స్టేడియం నిర్మిస్తే క్రీడల్లో శిక్షణ ఇచ్చే కోచ్ లు రావడానికి మార్గం ఏర్పడుతుంది. కోచ్ వస్తున్నారంటే విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యం అసాధరణంగా పెరిపోతుంది. చదువు తర్వాత మిగిన సమయాన్ని నిరుపయోగం చేసుకొనే విద్యార్థులు, యువకులు క్రీడల పట్ల శ్రద్ధ చూపుతారు. దీనివల్ల వారిలో క్రమశిక్షణ పెరుగుతుంది. కావలికి చెందిన కుంతూరు రవికుమార్ లాంటి కోచ్‌లు క్రీడల్లో శిక్షణ ఇవ్వడానికి స్టేడియం లేకపోవడంతో నెల్లూరుకు వెళ్లి శిక్షణ ఇస్తుంటారు. క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం వచ్చేలా చేయడంలో కూడా రవికుమార్ నిష్ణాతుడు.24 ఏళ్ల నుంచి ఖాళీగా ఉన్న స్థలంలో ఇకనైనా స్టేడియం నిర్మించి పుణ్యం కట్టుకోండి. ప్రతిపాదనలు పంపాం- ఆర్.కె.యతిరాజ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, నెల్లూరు. క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ని కావలికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్టేడియం నిర్మాణం చేయాల్సిన 9 ఎకరాల స్థలాన్ని చూపించారు. స్టేడియం నిర్మించాల్సిన ఆవశ్యకతను మంత్రికి వివరించారు. దీంతో మంత్రి ఆదేశాలు మేరకు కావలిలో స్టేడియంకు కేటాయించిన స్థలం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం, గ్రౌండ్ లెవలింగ్, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం ఇంజనీర్లు ద్వారా పనులు చేయడానికి అవసరమైన ప్లానింగ్, నిధులు తదితర అంశాలతో కూడిన నివేదికలు సిద్ధం చేయాల్సి ఉంది. ఈ నివేదిక తయారైన తర్వాత ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తే స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభం అవుతుంది.

క్రీడాసంఘాలకు లీజుకు ఇచ్చేయండి

క్రీడా సంఘాలకు స్థలాన్ని లీజుకు ఇచ్చేస్తే వారు స్టేడియం నిర్మించుకుంటారు. ఓట్ల కోసం క్రీడా కారులను, ప్రజలను మభ్యపెట్టడానికి స్టేడియం నిర్మిస్తామని ఉత్తుత్తి ప్రకటనలను నేతలు చేస్తున్నాడు. స్టేడియం కంటే చాలామంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వారు ఉన్నస్థితిలో ఉండేందుకు కషి చేయవచ్చు.

సమాధి గిరిబాబు,

అధ్యక్షుడు అమెచ్యూర్ అథ్లటిక్ అసోసియేషన్ కావలి.

ప్రజా సమస్యలపై ప్రజా పోరు ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కావలి రూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వెన్నుబారాలు మోపుతున్నాయి. ధరలు అదుపు లేకుండా పెరగటంతో సామాన్య మద్దతు ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయాలన్న సిపిఐ (యం)కేంద్ర కమిటీ పిలుపుతో ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు తాసిల్దారు కలెక్టరేట్ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కావలి డివిజన్ సిపిఐ (యం) పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఒక సందర్భంలో ఆయన పత్రిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు చార్జీలు పెంచబోమంటూనే తక్షణం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 6400 కోట్ల రూపాయల భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేయడన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఇది గాక మరో 11 కోట్లు వచ్చే ఏడాదికి ప్రజలపై బాలల వేయడానికి సిద్ధంగా ఉందన్నారు. జగన్ పాలనలో ఇసుక ధర రెట్టింపు పై నిర్మాణాలు కుంటూ పడ్డాయని, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అమలు చేస్తామని బాబు పదేపదే చెప్పారన్నారు. కానీ నేడు ఇసుక ధరలలో ఏమాత్రం మార్పు లేదన్నారు. అదేవిధంగా మద్యం షాపులు విచ్చల విడుతనం సమయం పెంచడం బిల్ షాపులకు తెరతీయటం ఘోరంగా ఉందన్నారు. మద్యాన్ని నీటించాల్సి%శీ%ది పోయి ఏరులై పారించాలనుకోవడం ప్రజల ఆరోగ్యాన్ని ఆదాయాన్ని కొల్లగొట్టి కొల్లగొట్టడమేనని ఆయన అన్నారు. ఇన్ని సమస్యలపై ప్రజా పోరు ధర్నా చేయాలని ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే ధర్నాను కావలి డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని తాళ్లూరు మాల్యాద్రి ఓ ప్రకటనలో తెలిపారు.

మూడో రోజులక్ష దీపోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోవిఆర్‌సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఉదయం.విశేష చండీ హెూమం,501 మంది దంపతులచే సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం ఘనంగా నిర్వహించారు.అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హెూమంలో పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సత్యానారాయణ స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 501 మంది దంపతులచే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతుల చేతులమీదుగా వేద మంత్రోచ్ఛరణల మధ్య సత్యనారాయణ వ్రతం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానంచేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారథి,తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఆవిష్కరణ

వన భోజనంలో మంత్రి నారాయణ దంపతులు

మంత్రి నారాయణను ఘనంగా సత్కరించిన బలిజ సామాజిక వర్గం నేతలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరంలోని కాపు భవనం వద్ద కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వన భోజనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలు హాజరయ్యారు. ముందుగా మంత్రి దంపతులకు బలిజ సామాజిక వర్గం నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కాపు భవనం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణదేవరాయులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే శివలింగానికి నారాయణ దంపతులు అభిషేకాలు చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కాపు భవనంలో వన భోజనాలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ ఆర్గనైజేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఆర్గనైజేషన్‌లో నెల్లూరులో సుమారు 15వేల మంది ఉన్నారని, ప్రపంచం మొత్తం 50 లక్షల మంది ఉన్నారన్నారు. వీరందరూ టెక్నాలజీ వెబ్ సైట్ ద్వారా ప్రజా సేవ చేస్తుంటారని తెలిపారు. నా చేతుల మీదుగా కాపు భవన్‌లో శ్రీ కృష్ణ దేవరాయులు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాపు భవనాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పేదల పాము కాటు వైద్యులు మోహన్ రెడ్డి ఇకలేరు



విశాలాంధ్ర - దగదర్తి : గత రెండు దశాబ్దాలుగా కావలి చుట్టు ప్రక్కల దాదాపు 50 గ్రామాల పేద రైతులు, రైతు కూలీలకు ఉచితంగా పాము, తేలు కాటుకు ఉచిత వైద్యం అందిస్తున్న మూలంరెడ్డి మోహన్ రెడ్డి గుండె పోటుతో మరణించారు. అశ్వని చారిటబుల్ ట్రస్ట్ అందించిన తేలు కాటు హోమియో కిట్‌తో వైద్యం ప్రారంభించిన మోహన్ రెడ్డి, తన స్వంత ప్రయోగాలతో విషపు సర్పాల కాటుకు కూడా వైద్యం చేయడం ప్రారంభించి విజయం సాధించారు. పొలాలలో, అటవీ ప్రాంతాలలో ఎవరైనా పేదలు పాముకాటుకు, తేలు కాటుకు గురైతే, అల్లోపతి వైద్యం చేయించుకోలేని పేదలు కావలి పట్టణం, సంకులవారితోట వారి ఇంటికి తీసుకువచ్చి వైద్యం చేయించుకునేవారు. తన ఇంటినే వైద్యాశాలగా మార్చిన మోహనరెడ్డి దాదాపు 50వేల మందికి పైగా ప్రాణాలు కాపాడారు. మోహన్ రెడ్డి మరణవార్త తెలిసిన పలువురు మోహన్ రెడ్డి తమ ప్రాణాలను కాపాడిన వైనం తెలుపుతూ రోదించారు. మోహన్ రెడ్డి భౌతిక కాయాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు, సామాజిక కార్యకర్తలు కూనం తాతిరెడ్డి, మాలకొండారెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, ప్రసన్నాంజనేయులు, రాజకీయ ప్రము ఖులు దర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ మోహన్ రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి 2014 సంవత్సరంలోనే ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ పురస్కారాన్ని అందించామని, పలు రాష్ట్ర స్థాయి పురస్కారాలు కూడా మోహన్ రెడ్డిని వరించాయని పేర్కొన్నారు. అశ్వని చారిటబుల్ ట్రస్ట్ అధినేత బచ్చు సుబ్బారావు సతీ సమేతంగా మోహనరెడ్డి ఇంటికి వచ్చి అభినందించారని వివరించారు. మోహన్ రెడ్డి మృతిపట్ల నాయుడుపేట డియస్పి చెంచుబాబు, కావలి రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు తమ సంతాపం తెలియజేశారు.

కొత్తపల్లిలో విస్తృతంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

విశాలాంధ్ర-కావలి రూరల్:కావలి మండలం కొత్తపల్లి పంచాయతీలో ఆదివారం టీడీపీ నాయకులు పొన్నగంటి రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది.గ్రామంలో సుమారు 130 మందికి పైనే టిడిపి సభ్యత్వాలు నమోదు చేసి ముమ్మరంగా కృషి చేస్తున్నారు. టీడీపీ నాయకులు పొన్నగంటి రవీంద్ర మాట్లాడుతూ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేసుకోవటం వలన ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలబడు తుందన్నారు. అందువల్ల ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకుని కుటుంబానికి భరోసా కల్పించాలని వారు కోరారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు వస్తున్నారని తెలిపారు. గ్రామంలో సభ్యత్వ నమోదులో నూరు శాతం లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేస్తున్నామని పొన్నగంటి రవీంద్ర నాయుడు తెలిపారు.

ఘనంగా మాజీ మంత్రి కాకాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు మండల పరిధిలోని కొమ్మలపూడి గ్రామంలో సర్పంచ్ బందెల వేణుగోపాల్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ లోని చిన్నారులు మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా జడ్పీ చైర్మన్గా తమ నాయకుడు కాకాని అద్భుతంగా రాణించారని అన్నారు. కాలనీలో రోడ్లు డ్రైన్లు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఆయన చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించిన ఘనత ఆయనదేనన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీమంత్రి కాకాని చేసిన సేవలను గుర్తు చేసుకుంటూన్నారు. కాకాని అన్నకి మా గ్రామ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండేపల్లి సర్పంచ్ వెంకట రమణయ్య, కోఆప్షన్ సభ్యులు నాగూర్ భాషా, వైకాపా నాయకులు: కరిముల్లా, గుర్రం ప్రభాకర్, బట్టా మస్తానయ్య, బట్టా మధుబాబు ,బట్టా భాను ప్రకాష్, గుర్రం ప్రకాష్, బందెల శ్రీనివాసులు, ఉమ్మడి మహేష్, మల్లేశ్వర రావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, కొమ్మలపూడి యూత్, పాల్గొన్నారు.

సంఘమేశ్వర ఆలయంలో..

మండల కేంద్రమైన మనుబోలు మాజీ మంత్రి కాకాని జన్మదిన వేడుకలు మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంగమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ లోని చిన్నారులు మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా జడ్పీ చైర్మన్గా తమ నాయకుడు కాకాని అద్భుతంగా రాణించారని, అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు .కాలనీలో రోడ్లు డ్రైన్లు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. మనుబోలు ఉప సర్పంచ్, యువ నేత కడివేకి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డి కు అత్యంత ప్రీతి పాత్రమైన చిన్నారుల మధ్య కేక్ కట్ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆయన చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించిన ఘనత ఆయనదేనన్నారు. అనంతరం దాసరి భాస్కర్ గౌడ్, ముంగర రవీందర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీమంత్రి కాకాని చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను గుర్తు చేసుకుంటూకొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఏలూరు భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, కంచి మణి, కన్నా సుబ్బయ్య,కోటేశ్వరరావు నవకోటి, తుపాకుల గిరి,దయాకర్, హరినాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

24వ వార్డులో తెలుగుదేశం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాలు మేరకు 24వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మధిర మధు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు.కేవలం 100రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకుంటే రెండు సంవత్సరాల పాటు 5 లక్షల రూపాయల ప్రమాద భీమాకు అర్హత పొందే అవకాశమును సద్వినియోగం చేసుకొవాలి వార్డు ప్రజలకు మధిర మధు తెలియజేశారు.

రోడ్లపై ప్రత్యేక దృష్టి సాధించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర- నెల్లూరు : ఉదయగిరి నియోజకవర్గం రోడ్లపై స్థానిక శాసన సభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి పెట్టి పెట్టారు నియో జకవర్గ అభివృద్ధిలో భాగంగాఎన్నికల సమయంలో నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో తిరిగిన ఆయనకు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు దర్శనమిచ్చాయి. చలించిపోయిన ఆయన తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలోకి రాగానే రోడ్ల రూపురేఖలు మారుస్తానని ఆయన ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకునే క్రమంలో సుమారు 100 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా, సిసి రోడ్లు చూడని మారు మూల గ్రామాలలో సైతం ఏర్పాటు చేస్తున్నారు. 333 పనులు ఎనిమిది మండలాల్లో జరుగుతున్నాయి. అంతేకాకుండా మరో 20 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపి ఉన్నారు.దీంతో ఉదయగిరి నియోజకవర్గ లోని రోడ్లు రూపురేఖలు మారుతున్నాయి. ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తికాగా స్థానిక శాసనసభ్యులు కాకర్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని జరుగుతున్న పనులు చూసి చెప్పవచ్చు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల గడపకు అందజేస్తున్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రికార్డు స్థాయిలో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని మేధావులు సీనియర్ సిటిజన్ లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తోనే అభివృద్ధి సాధ్యమని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టిడిపి నాయకుల ఆధ్వర్యంలో చేపల వేలం..!

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని కొలనుకుదురు గ్రామ పరిధిలో ఉన్న రెండు దొరువులు, ఒక వాగులో చేపలు పట్టేందుకు స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శివాలయం వద్ద ఆదివారం వేలం నిర్వహించారు. అయితే ఈ వేలంపై సర్పంచికి గాని, అధికారులకు గాని, మీడియాకు గాని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామస్తుల ఏకాభిప్రాయంతో సంబంధం లేకుండా వేలం నిర్వహించడంపై విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా అధికారులు లేకుండానే వేలంపాట నిర్వహించడంపై గ్రామంలో పలువురు గుసగుసలాడుకోవడం విశేషం.

పారిశుద్ధ పనులు చేయించిన పదో వార్డు స్వతంత్ర అభ్యర్థి ఎండ్లూరి ఆంజనేయులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం:మండలంలోని పోలినేనిపాలెం గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి కొళాయి ప్రాంగణం చెత్త, చెదారం, మట్టి కుప్పలతో నిండిపోయింది. మంచి నీటి కోసం వచ్చే కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారింది.ఈ విషయాన్ని 10వ వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి. ఆంజనేయులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు.తన సొంత నిధులతో క్లీనింగ్ చేయించారు. కాలనీవాసులు ఆంజనేయులుకు అభినందనలు తెలియజేశారు.

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కైలాసం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టీ.టీ.డీ బోర్డు మెంబర్‌గా నియమితులుఅయినందుకు కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం నుంచి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బీ.జే.పీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి నెల్లూరు రీజనల్ చైర్మన్ గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, సిహెచ్ రాంమోహన్ రెడ్డి,లేబూరు సతీష్ రెడ్డి,చిలకూరు సుదీప్ రెడ్డి, పామాంజి కిషోర్,దొంతాల మహేష్, నెల్లూరు వెంకటశేషయ్య,నెల్లూరు శ్రీనివాసులు,చేవూరు వెంకట్రావు, మురళి పాల్గొన్నారు.

కాకాణి పుట్టినరోజుకు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ముత్తుకూరు : మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెల్లూరులోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 453 మంది యువత రక్తదానం చేసినట్టు ఎంపీపీ గండవరపు సుగుణ తెలిపారు. సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి ఆకాని గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నెల్లూరులోని ఆయన నివాసం వద్ద ముత్తుకూరు మండలంలోని నాయకులు, యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం జరిగిన రక్తదాన శిరీరంలో ముత్తుకూరు మండలం నుండి 4503 మంది యువకులు రక్తదానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో జరిగిందని ఆమె తెలిపారు. అలాగే మండలంలోని అందరు నాయకుల, యువ నాయకుల సహాయ సహకారాలు కూడా అందించారని ఆమె తెలిపారు. అలాగే యువతను ఈ శిబిరానికి తీసుకొని రావడంలో మండల పరిధిలోని వైసీపీ శ్రేణులు తమ వంతు కృషి చేశారని ఆమె తెలిపారు. రక్తదాన శిబిరం మూవీ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారని ఆమె తెలిపారు.

పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర -కావలి : నెల్లూరు జిల్లా , కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు ,బియ్యం, ప్రతి నెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేయడం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పి పద్మజకి, డాక్టర్ పార్థసారథి రాజు -డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి,డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు,యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. పిల్లలు ఎంతో ఇష్టంగా చదువుకోవాలని తెలిపారు.

మున్సిపల్ మినీ స్టేడియాన్ని పరిశీలించిన శాప్ చైర్మన్ రవినాయుడు

విశాలాంధ్ర -కావలి : నెల్లూరు జిల్లా, కావలిలో మున్సిపల్ మినీ స్టేడియం ను శాప్ చైర్మన్ అనిమిని రవికుమార్ చౌదరి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేడియం పాత నిర్మాణ. ప్రణాళికను పరిశీలించి కొత్త ప్రణాళికను సిద్ధం చేయాలనీ అధికారులకు అదేశలు జారీ చేశారు.. స్టేడియం లో ఉన్న ఇండోర్ స్టేడియంతో పాటు క్రికెట్ ప్రాక్టీస్ గ్రౌండ్ ను పరిశీలించి కొంత సేపు చిన్నపిల్లతో క్రికెట్ ఆడారు..అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన పై అపారమైన నమ్మకంతో శాప్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలు పై దృష్టి సారించిందన్నారు. తప్పనిసరిగా కావలి లో అసంతృప్తి గా నిలిసిన ఈ మినీ స్టేడియంను అతిత్వరలో డీ.పి.యర్‌ను సిద్ధం చేసి అందరికి ఉపయోగ పడేలా మల్టి స్టేడియంగా అభివృద్ధి చేసెందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

అరుదైన నోని మొక్క - క్యాన్సర్ నివారణకి చక్కనైన ఔషధం..!

విశాలాంధ్ర - కావలి రూరల్ : కావలి మండలం అన్నగారి పాలెం పంచాయితీలోని నడింపల్లి గ్రామంలో ఓగిరాల ఉమామహేశ్వరరావు తన తోటలో "నోని" అనే అరుదైన మొక్కను పెంచుతున్నారు. ఈ మొక్కను విదేశాల నుండి తెప్పించి పెంచుతున్నట్లు తోట యజమాని తెలిపారు. ఈ మొక్క ఖరీదు కుమారు సుమారు 2లక్షల 50 వేలు పైనే ఖరీదు అయినట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ జాతి మొక్క చాలా అరుదుగా దొరుగుతుంది. ఆ చెట్టు కాసే కాయలు క్యాన్సర్ కణాలను చాలా దొహదపడుతుందని తెలిపారు. ఆ చెట్టుకు కాసే కాయలను క్యాన్సర్ పేషెంట్లు తినడం వల్ల క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా ఆ కణాలను అక్కడే కట్టడి చేసి రోగి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు.కాయలను మూడునెలలు మగ్గబెట్టి వచ్చిన రసాయనాన్ని ప్రతిరోజు రెండు స్పూన్లు తాగటం వల్ల క్యాన్సర్ కణాలు తగ్గుతాయని తోటయజమాని ఓగిరాలఉమామహేశ్వరరావు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని భోగ్యం వారిపల్లి సమీపంలో జాతీయ రహదారి వద్ద అదుపుతప్పి దుకాణాల పైకి దూసుకెళ్లిన ఇసుకలారీ. ఆ సమయంలో దుకాణాలు మూసి ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. పైగా ఆదివారం అయినందున జనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరుబాట

విశాలాంధ్ర-విడవలూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాపోరు బాట కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వాలు మారిన పేద ప్రజల రాతలు మానడం లేదని అన్నారు వారికి పనులు కల్పించాలని విద్యుత్ ప్రూఫ్ చార్జీలు ప్రభుత్వ భరించాలని స్మాట్ మీటర్ల బిగించే ప్రయత్నాలు విరమించుకోవాలని నిత్యావసర వస్తువుల ధరలు చాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ అధ్యక్షులు తలారి సురేష్ మనపర్తి అంకయ్య ఖాదర్ మస్తాన్ బడుగు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు గుంటలను స్వచ్ఛందంగా మట్టితో చదును చేసుకున్న దివ్యాంగులు

విశాలాంధ్ర -కావలి : కావలి 16వ వార్డ్ ముసునూరు దివ్యాంగుల కాలనీకి పోయే రోడ్డు నందు విపరీతంగా గుంటలు పడి సైకిల్స్ మూడు చక్రాల వాహనాలు విపరీతంగా డ్యామేజ్ అవుతుండడం వలన దివ్యాంగులు అనుకొని అక్కడక్కడ కొన్ని చోట్ల పెద్ద గుంటలను పూడ్చారు. దివ్యాంగుల నాయకుడు మండవ వెంకటరావు చైతన్య రథం. వాహనం వారానికి రెండు మూడు సార్లు ఇరిగి ఇబ్బంది పెడుతుంది పాడవుతుంది అదేవిధంగా మా భాషా,శ్రీను వెంకటేశ్వర్లు భాషా ప్రళయకావేరి రాజువి కూడా దెబ్బ తినుట వలన స్వచ్ఛందంగా గుంటలు గుంటలు పూడ్చుకుంటున్నామన్నారు. త్వరగా మున్సిపాలిటీ వారు కాలానికి రోడ్ వేయాలని మొన్న వారంలో కాలనీ ఇళ్లల్లోకి నీళ్లు వచ్చినవి మున్సిపల్ కమిషనర్ ఎంఎల్‌ఏ తేమ ఆరిన వెంటనే రోడ్డు వేస్తామన్నారు. కనుక వెంటనే కాలనీలో రోడ్లు కరెంట్ సౌకర్యం కల్పించాలని టీడీపీ విభిన్న ప్రతిభా వంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ మండవ వెంకటరావు కోరారు.

నేడు జాతీయ విద్యా దినోత్సవం

- మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి



విశాలాంధ్ర - కొండాపురం : నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం. ఈ సందర్భంగా సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి ఈ విధంగా తెలియజేస్తున్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, స్వాతంత్ర్య భారత తొలి కేంద్ర విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి నవంబర్ 11ను 2008 నుంచి జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఆయన 11 ఏళ్ల పాటు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలందించారు. వారు దేశ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. దేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ప్రతిష్టాత్మక ఐఐటి విద్యాసంస్థలు ఏర్పాటుకు కృషి చేశారు. విద్య అనేది అందరికీ ప్రాథమిక హక్కుగా ఉండాలని, అది ఉచితంగా అందరికీ అందాలని ఆయన భావించి అనేక పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేశారు. అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ స్థాపనకు కృషి చేశారు. భారత ప్రభుత్వం ఆయనకు 1992లో భారతరత్న అవార్డు ప్రకటించారు. జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా అనేక పాఠశాలలు, కళాశాలలు అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించడం చేస్తాయి.